చెన్నై | మంగళవారం | ఏప్రిల్ | 23 | 2019 సాక్షి

# ఘనంగా 'శ్రీరామచంద్ర' స్నాతకోత్సవం

టీ.నగర్: శ్రీరామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్ ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు. వర్సిటీ చాన్స్‌లర్ వీఆర్ వెంకటాచలం, ప్రో చాన్స్‌లర్ ఆర్‌వీ సెంగుట్టువన్ వేదికనలంకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ ఎస్ ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 250 ఎడీఆర్ మానిటరింగ్ సెంటర్స్ అధిక శాతం వైద్య కళాశాలల్లో ఏర్పాటైనందున మందుల పనితీరుపై సకాలంలో నివేదికలు అందజేయాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న మందుల భద్రతా పర్యవేక్షణ పథకం కింద దేశంలో తయారవుతున్న పలు యాంటీబయాటిక్ మందుల సమాచారాన్ని మందుల తయారీ సంస్థలకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని కృత్తికావల్లితోపాటు విద్యార్థులు 22 బంగారు పతకాలను డాక్టర్ ఈశ్వర రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. చాన్స్‌లర్ వీఆర్ వెంకటాచలం, ప్రో చాన్స్‌లర్ ఆర్‌వీ సెంగుట్టువన్ డిగ్రీ పట్టాలను, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ డాక్టర్ పీపీ విజయరాఘవన్ తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థినికి బంగారు పతకం అందజేస్తున్న డాక్టర్ ఎస్ ఈశ్వరరెడ్డి, చాన్స్‌లర్ వెంకటాచలం, సర్టిఫికెట్ అందజేస్తున్న ఆర్‌వీ సెంగుట్టువన్